ప్రజాశక్తి

Vol. 2, no. 45

(Feb. 17, 1947)

బెజవాడ, 1947

Prajāśakti

Vol. 2, no. 45

(Feb. 17, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 | 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 17—2—47 సోమవారం [సంచిక 45

స్మట్సు ప్రభుత్వంపై ట్రాన్సువాల్ కాంగ్రెస్ ఫిర్యాదు

జొహానెస్బర్గు, ఫిబ్రవరి 16

దక్షిణాఫ్రికా భారతీయ నాయకులైన డాక్టరు దాదూ, డాక్టరు నాయకరు గారలకు, ఢిల్లీలో జరుగబోయే ఆసియా దేశాల మహాసభకు వెళ్ళడానికి అనుమతిని నిరాకరించింది స్మట్సు ప్రభుత్వం.

ఈచర్య మిత్రరాజ్య ప్రణాళికకు, మిత్రరాజ్య సంస్థ ఉనికికి భంగకరము కాబట్టి, వెంటనే తగినచర్య తీసుకోవలసిందని కోరుతూ ట్రాన్సువాల్ భారతీయ కాంగ్రెసు కార్యవర్గం మిత్రరాజ్యసమితి కార్యదర్శికి తంతి పంపింది.

మధురలో 2500 మంది ఉపాధ్యాయుల ప్రదర్శనం

మధుర, ఫిబ్రవరి 15

నిన్న సాయంకాలం మధుర జిల్లాలో నిదేదేళ్ళ ప్రదేశాలనుండి వచ్చిన 25 వందలమంది ఉపాధ్యాయులు పెద్ద ఊరేగింపు, బహిరంగసభ జరిపారు.

ప్రభుత్వం ఈమధ్య ప్రకటించిన జీతాలస్కేల్ను రద్దు చేసివెయ్యాలనీ, ఉపాధ్యాయులకు కనీసజీతం రు. 50 ఇవ్వాలనీ, కరువుభత్యం హెచ్చింపాలనీ, ఇంట అద్దెలు ఇవ్వాలనీ, ప్రభుత్వపు పాఠశాలలు, లోకల్బోర్డు పాఠశాలల లోని ఉపాధ్యాయుల మధ్య చూపిన హెచ్చుతగ్గులు తొలగించాలనీ తీర్మానాలు చేశారు.

కార్మికుల స్థితి నానాటికి అధ్వాన్నమవుతున్నవి

కడుపు నిండని జీతాలు సమ్మెలకు దారి తీస్తున్నవి

ప్రభుత్వ నిర్బంధవిధానం మితిమీరు తున్నది

అఖిల భారత ట్రేడ్యూనియన్ కాంగ్రెస్ సమావేశంలో కార్యదర్శి నివేదిక

కలకత్తా, ఫిబ్రవరి 16

ఈ రోజు కలకత్తాలో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మహాసభ 22వ వార్షిక సమావేశంజరుగుతున్నది. అందులో ఈసం వత్సరం జరిగిన కార్యకలాపాలను గూర్చి ట్రేడ్యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి యన్. యమ్. జోషీ ఒక నివేదికను సమర్పించారు. అందులోని భావాల నిక్కడ ఇస్తున్నాము.

"గడచిన సమావేశం మదరాసులో 1945 జనవరిలో జరిగి రెండేళ్ళయింది. ఈ రెండేళ్ళలో ఎన్నో మహత్తర సంఘటనలు జరిగాయి. ఫాసిస్టు శక్తులు సంపూర్ణ పరాజయం చెందాయి. శాంతి స్వతంత్రసౌభాగ్యాలకోసం మిత్రరాజ్యసమితి ఏర్పడింది. ప్రపంచ చరిత్రలో తొలిసారిగా ప్రపంచ కార్మిక సమాఖ్య (వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్యూనియన్స్) ఏర్పడింది. ఆశియా ప్రజలు పురోగమిస్తున్నారు. ప్రతి చోటా స్వతంత్ర పోరాటం దివ కార్యక్రమంలో ప్రథమస్థాన మాక్రమిస్తున్నది.

జీవితప్రమాణం పెరిగిపోతోంది

"ఈ రెండేళ్ళలో ప్రజలకు ముఖ్యంగా కార్మికవర్గం చాల బాధలకు లోనైనది. జీవిత ప్రమాణం విపరీతంగా పెరిగింది. ఈ జీవిత వ్యయం తగ్గించాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

"కార్మికులకిస్తున్న కరువుభత్యాలు ఏ మాత్రం చాలడంలేదు. జీవిత ప్రమాణానికి అనుగుణంగా వీటినివ్వడంలేదు. ఈదృష్టితో లెక్కవేసినట్లయితే పరిశ్రమలలోని కార్మికుల జీతాలు మాటికి 20 నుండి 80 వంతుల దాక తగ్గిపోయాయి. ఇక బొంగవ్యర్థం ఉన్నదన్న సత్యాన్ని గమనిస్తే కార్మికుని జీవితవ్యయమెంత పెచ్చుపెరిగి పోయిందో తెలుస్తుంది.

మంత్రులపై పెట్టుకున్న ఆశలు ఫలించలేదు

"ప్రజలకుబాధ్యతవహించే మంత్రివర్గాలు రాష్ట్రాలలో ఏర్పడడంతో, తామిక కష్టాలనుండి గట్టెక్కవచ్చుగదా అని కార్మికులెంతో ఆశపడ్డారు. దురదృష్టవశాత్తు ఆ ఆశలింకా ఫలించలేదు.

(మిగతా 4 వ పేజీలో)

కేంద్రప్రభుత్వంనుండి లీగు తొలగిపోదు

చుంద్రిగర్ ప్రకటన

లాహోర్, ఫిబ్రవరి 15

తాత్కాలిక ప్రభుత్వ సభ్యులలో వచ్చిన విభేదాలను గూర్చి ప్రశ్నించగా అ. ప్రె. విభేదాలకితాత్కాలిక ప్రభుత్వంలోని లీగు సభ్యుడు చుంద్రిగర్ ఇలా సమాధాన మిచ్చారు.

"కాంగ్రెస్కూడ బ్రిటిష్ ప్రణాళికను అంగీకరించలేదు. కాబట్టి లీగు తాత్కాలిక ప్రభుత్వాన్ని వదలిపెట్టాలి అన్న సమస్యే ఏర్పడదు.

"బ్రిటన్ యొక్కడిసెంబరు 6వతేదీ ప్రకటనను (గ్రూపింగులనుఅంగీకరించాలి.)ఏమీ అరకొర లేకుండా కాంగ్రెస్ అంగీకరించ లేదు. కాంగ్రెస్ యీ ప్రకటనమొదల కనబరచిన దృక్పధం దాదాపు నిరాకరణ లాంటిదే.

"ముస్లింలీగులాగే, కాంగ్రెస్ కూడ తన అఖండ హిందూస్థాన్ అతివాద విధానమునుండి దిగివచ్చి పరిమితాధికారాలుగల కేంద్రాన్ని అంగీకరించేవరకు భారతదేశంలోని హిందూ ముస్లిములకు సమాధానం కుదిరే ఆశలేదు.

"ఇప్పుడుకాంగ్రెస్ అనుసరిస్తున్నవిధానం మూలంగా, బ్రిటిష్ ప్రణాళికను నిరాకరించడంకన్నా కాంగ్రెస్కు వేరేగత్యంతరం లేదు. కాంగ్రెసువారి వ్యాఖ్యానాల ప్రకారం ఆ బ్రిటిష్ ప్రణాళిక, లీగుకోరే మితవాద వాంఛ అయిన ముస్లింరాష్ట్రాల గ్రూపింగులను కూడ ఏర్పరచడంలేదు."

డిటెన్యూల దుర్భరస్థితి

దేశభక్తులు వెంటనే ఆందోళనచేసి మంత్రివర్గంమీద ఒత్తిడి తేవాలి

మద్రాసు, ఫిబ్రవరి 15

మద్రాసురాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి. చక్రయ్య చెట్టియార్ రాజకీయ ఖైదీల పరిస్థితులపై ఈ విధంగా ప్రకటిస్తున్నారు:

"రాజకీయ ఖైదీలకిచ్చే సౌకర్యాలను గురించి మద్రాసుప్రభుత్వం చేసిన ప్రకటన నేడు వెల్లూరుజైలులో అర్డినెన్సు అధికారం క్రింద అరెస్టుచేయబడిన 120 మంది డిటెన్యూల సమస్యకు ప్రాధాన్యత నిస్తోంది. ఈ డిటెన్యూలు ప్రారంభంలో సాధారణ ఖైదీలవలె పరిగణించబడ్డారు. తమకు జరుగుతూన్న నిరాదరణకు వ్యతిరేకిస్తూ వారు ఫిబ్రవరి 3వ తేదీన చేసిన నిరశనవ్రతము, అసెంబ్లీలోని ప్రశ్నోత్తరాలు, పత్రికలలో ఆందోళన ఫలితంగా ప్రభుత్వంకదలి వారి సౌకర్యాలను గురించి జైలు అధికారులకు ఆజ్ఞలు పంపింది. ఆ ఆజ్ఞలు కూడా వారిని శిక్షిత ఖైదీల మాదిరిగా చూడాలనే ఇవ్వబడ్డాయి: కూడు-గుడ్డల రెంటి విషయంలో జైలులో ఎటువంటి పరిస్థితులు అనుభవించాలో తెల్పుతుంటే ఈ ఆజ్ఞల అంతర్ధార్థం తెలుస్తుంది. శిక్ష, నేరారోపణలేని ఈ డిటెన్యూలకు 'బి' క్లాసు తిండి యిస్తామన్నారు. అంటే రోజుకు 0—12—6 అన్నమాట. జైలు ఉద్యోగుల చేతుల్లోంచి ఖైదీకి వచ్చేటప్పటికి ఏ కొళ్ళాల ఖరీదు వస్తువులో మాత్రమే దక్కుతాయి. ఈవేళ మద్రాసులో పూటకు హోటలులో భోజనం 10 అణాలు వుండంటే దానివిపట్టి ఈ ఖైదీలకు జైలులోదొరికే భోజనం ఎలా వుంటుందోఆలోచించండి. 1940-45లమధ్య అద్వయిజర్ల కాలంలో మొదటి తరగతి డిటెన్యూకు రు. 1-14-0. రెండవ తరగతి వారికి రు 1-3-0 లు వస్తు భోజనానికే యిచ్చారు. కాంగ్రెసు మంత్రుల కాలంలో ఆనాడిచ్చిందాన్లో సగంకూడా ఇవ్వడంలేదంటే ఏమనుకోవాలి? బహు హీనముగా పరిగణించబడే రాజకీయ కక్షలు వారి మనస్సులలో పని చేస్తున్నాయనుకోవలసి వుంటుంది.

"ఆదేవిధంగా దుస్తుల విషయంలోకూడా జరుగుతూంది. నేడు వారికి 'బి' క్లాసు ఖైదీల దుస్తులు మాత్రమే ఇస్తున్నారు. 1940-45 కాలంలో ఈ కాంగ్రెసు-కమ్యూనిస్టు డిటెన్యూలకు ఏడాదికి రు. 60 బట్టలకు భత్యంగా ఇచ్చారు.

"ఇదిగాక, రాత్రులపూట 'లాకప్'ను గూర్చి, బంధువులతో ఇంటర్వ్యూలు, జాబులను గురించి మంత్రుల ఆజ్ఞలలో ఏమీ లేదు. సిగరెట్లు, వ్యక్తిగత భత్యాలు, కుటుంబపు భత్యాలమాట అసలేలేదు. 1940-45 ల మధ్య డిటెన్యూలకు రాత్రులు లాకప్లేదు. నేడు అందరూ ఖైదీలమాదిరిగా రాత్రులందు లాకప్ చేయబడుతున్నారు.

"రాజకీయనాయకులను, కార్మికసంఘాల నాయకులను కేసు విచారణలేకుండా ఆర్డినెన్సుపేరిట అరెస్టుచేసి, డిటైన్ చేయడమేగాకుండా, కక్షసాధించే మాదిరిగా వీరియెడ వ్యవహరించడం సహించదగిన విషయం కాదు. 1940-45 లలో కాంగ్రెసు-కమ్యూనిస్టు డిటెన్యూలుకోరి, పోరాడి అద్వయిజర్ల నుండి తెచ్చుకున్న సౌకర్యాలను నేడు కాంగ్రెసు ప్రభుత్వహయాములో డిటెన్యూలకు నిరాకరించడాన్ని దేశభక్తులు, కాంగ్రెసువాదులు నిరసించాలి.

"అన్ని పార్టీలనాయకులకు, ముఖ్యంగా కాంగ్రెసువాదులకు, పత్రికలకు నాదొక్క విజ్ఞప్తి. డిటెన్యూల న్యాయమైన కోరికలు మద్రాసు ప్రభుత్వం అంగీకరించి, వెంటనే అమలుజరిపేలాగ ఒత్తిడి తీసుకురావాలి."

హాస్పిటలులో డిటెన్యూ

మద్రాసు, ఫిబ్రవరి 15

ట్యూటికోరిన్లో జనవరి 24 వ ఆర్డినెన్సు క్రింద అరెస్టు చేసి, మద్రాసు జైలులో నిర్బంధించబడిన వి. శంకర నారాయణ్ అనే డిటెన్యూను నేడు మద్రాసు జనరల్ హాస్పిటలులో చేర్చారు.

రాష్ట్రనిర్మాణంలో ప్రాతినిధ్యం కావాలి

లాహోరు, ఫిబ్రవరి 15

అఖిలభారత క్రయిస్తవ లీగు కార్యవర్గ సమితి ఇలా ప్రకటించింది.

"కేంద్రరాజ్యాంగ శాసనంగాని, గ్రూపు, రాష్ట్రాల రాజ్యాంగశాసనాలుగాని, కాంగ్రెసో లీగో లేక యిరువురూ కలిసో తయారుచేసినప్పుడు, మాకు తగినంత ప్రాతినిధ్యంలేకపోతే, ఆ రాజ్యాంగాన్ని మేము అంగీకరించి తీరవలసిన నిర్బంధంలేదు."

స్టెర్లింగు నిల్వలు

ప్రాథమిక చర్చలముగింపు

భారతదేశానికి బ్రిటన్ బాకీ పడిన స్టెర్లింగు నిల్వల విషయమై సంప్రదించడానికి ఇంగ్లాండునుండి ప్రభుత్వ పక్షంగా కొందరు ఇండియాకు వచ్చారని పాఠకులకు తెలుసు.

ఆ వచ్చినవారూ, భారత ప్రభుత్వ అర్థిక శాఖ కలసి ప్రాథమిక చర్చలు సాగించారు. ఆ చర్చలు ఈ రోజుతో ముగిశాయనీ, తర్వాత ఏప్రెల్ ఆఖరున తిరిగి చర్చలు యథాప్రకారంగా సాగుతాయనీ ప్రభుత్వం ప్రకటించింది.

బొగ్గుగనుల స్థితిపై విచారణ సంఘం

ధనబాద్, ఫిబ్రవరి 15

బెంగాల్లోను, బీహారులోనూగల బొగ్గుగనులలో కార్మికులకు, యజమానులకుమధ్య తగాయిదాలను పరిష్కరించేటందుకై భారత ప్రభుత్వం ఒక ఉపసంఘాన్ని వేసింది. ఉపసంఘంవారు రేపు తమ విచారణ ప్రారంభిస్తారు. తర్వాత వారు బెంగాల్ వెడతారు.

కోయంబత్తూరు సమ్మె సాగుతూనే వుంది

మద్రాసు, ఫిబ్రవరి 15

కోయంబత్తూరులోని 32 మిల్లులలోనూ 40 వేలమంది కార్మికులూ చేస్తూన్న సమ్మె శాంతియుతంగా జరుగుతూంది.

బట్టమిల్లు కార్మికుల సమ్మెకు సానుభూతిగా పట్టణంలోని ఇతర కర్మాగారాలలోని కార్మికులు 18 వ తేదీన సమ్మె చేశారు.

శుక్రవారంనాడు మంత్రివర్గం ఈసమ్మెను గురించి చర్చ జరిపింది. కాని ఒక నిర్ణయానికి రాలేకపోయింది.

తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజనాడర్, కోయంబత్తూరుజిల్లా టెక్స్టయిల్ కార్మికసంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. కుప్పుస్వామిగార్లు ప్రధానితో, కార్మికమంత్రితోనూ సమ్మె విషయమై చర్చించారు. ప్రధాని ఢిల్లీనుండి వచ్చాక తరువాయి చర్చలు సాగించుతారు.

భారత సమస్యను బ్రిటన్ వచ్చేవారం చర్చిస్తుందట

తాత్కాలిక ప్రభుత్వాన్ని లీగు వదలదు

లండన్, ఫిబ్రవరి 15

తాత్కాలిక ప్రభుత్వంలో లీగుసభ్యులు ఉండ వీలులేదంటూ పండితనెహ్రూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్రాసిన లేఖల విషయమై, బ్రిటిష్ మంత్రివర్గం వచ్చేవారంలో జరిగే సమావేశంలో చర్చిస్తుందని తెలుస్తున్నది. అందుతోపాటు, లీగుసభ్యులు పంపిన సమాధానాన్నికూడ వారు ఆలోచిస్తారట. నెహ్రూ రెండవజాబు వ్రాసినమాటను అధికారవర్గాలు చెప్పకున్నా అదినిజమేనని తెలుస్తున్నది. మంత్రివర్గం చర్చించినతర్వాత, భారత సమస్యపై పార్లమెంటులో ఒకప్రకటన జరుగుతుంది. ఆ ప్రకటన ఏధోరణిలో ఉంటుంది అనే విషయంమాత్రం తెలీడం లేదు.

మంత్రివర్గం, తాత్కాలిక సమస్య అయిన లీగు రాజ్యాంగసభను బహిష్కరించిన విషయాన్నే కాక అసలు భారత రాజ్యాంగసమస్యనే పరిశీలిస్తారట.

లీగుసభ్యులను వెళ్ళమనలేదు

మరికొన్ని వార్తలవల్ల బ్రిటన్ లీగుసభ్యులను తాత్కాలిక ప్రభుత్వాన్ని విడిచి వెళ్ళమని చెప్పారనితెలుస్తున్నది. వైస్రాయి వేవెల్ నెహ్రూ వ్రాసిన జాబును లీగు సభ్యులకు ముందుగనే చూపించి, వారు సమాధానం వ్రాసియిచ్చింతర్వాతే రెండింటినీ కలిపి బ్రిటిష్ ప్రభుత్వానికి పంపాడట. కాని లీగుసభ్యుల సమాధానపత్రాన్ని మటుకు నెహ్రూకుచూపలేదని తెలుస్తున్నది. ఇలాంటి వేవెల్ ధోరణిచూచి పై వార్తలు ప్రాకుతున్నవి.

ఏమైనా లీగు కాంగ్రెసుల వివాదాలపేర మరొకతూరి తాము అవార్డు యివ్వడానికి అవకాశం దొరికింది. దీనిని బాగా ఉపయోగించుకొని బ్రిటన్ తన పెత్తనాన్ని మరింత దృఢపర్చుకొనే ప్రయత్నం చేసితీరుతుంది. ఈ సూచనలే ఎక్కువ కనిపిస్తున్నాయి.

వ్యవసాయోత్పత్తి అమ్మకాల పన్ను

మద్రాసు, ఫిబ్రవరి 15

భూమిపై పన్నువేసే పద్ధతిని పూర్తిగా రద్దుచేసి, వ్యవసాయోత్పత్తి యొక్క అమ్మకం మీద పన్నువేసే పద్ధతిని ప్రవేశపెట్టాలని మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తూంది.

ఈ సందర్భంలో ఒక స్పెషల్ ఆఫీసరును నియమిస్తూ ప్రభుత్వ ప్రకటన వెలువడింది.

5 వేలకు పైబడిన వ్యవసాయాదాయాలపై ఆదాయపు పన్ను వేస్తూ ప్రభుత్వం త్వరలోనే అసెంబ్లీలో ఒక బిల్లును ప్రవేశపెట్టబోతూంది.

ప్రజాశక్తి
1947 ఫిబ్రవరి 17 : సోమవారం

పత్రికా సంపాదకుల కర్తవ్యం

ఆంధ్రరాష్ట్ర పత్రికా సంపాదకుల కార్యవర్గం 9వ తేదీన బెజవాడలో సమావేశమయింది. ప్రజారక్షణ ఆర్డినెన్సులో వ్యక్తి స్వాతంత్ర్యాన్ని, పత్రికా స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని అరికట్టే భాగాలను ఖండించింది.

కాంగ్రెస్ హయాంలో పోలీసు రాజ్యం

మద్రాసు పోలీసు యాక్టుక్రింద ఏలూరులో 50 మందికి నోటీసులు

ఏలూరు, ఫిబ్రవరి 15

ఏలూరు పట్టణ పరిసర ప్రాంతాల్లో ప్రదర్శనలు, సభలు జరపకూడదని రెండు నెలల క్రితం 144 సెక్షను జారీచేశారు. అది ఫిబ్రవరి 10 వ తేదీతో అంతమయింది.

కాని ప్రస్తుతం మద్రాసు పోలీసుయాక్టు 30, 30 ఎ. ల క్రింద యేలూరు పట్టణ సరిహద్దులలోపల జిల్లా పోలీసు సూపరిండెంటు లైసెన్సు పొందకుండా ప్రదర్శనలు, సభలు జరుపరాదని సుమారు 50 మంది ప్రజా సంస్థల వర్కర్లకు నోటీసులు జారీచేశారు.

దొంగవ్యాపారులకు వెంటనే బెయిలు

ప్రజాసేవకునికి కాలయాపన

సి. యల్. నారాయణకు బెయిలు నిరాకరణ

తక్కినవారందరూ బెయిలుపై విడుదల

ప్రకటన

ఇంగ్లీష్ సామ్రాజ్యవాదుల కుట్రకు మంత్రివర్గం ఉపయోగపడరాదు

ప్రజాస్వామికాన్ని మంట గలపవద్దని ప్రముఖుల హెచ్చరిక

నూజివీడు తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు

నూజివీడు, ఫిబ్రవరి 11

"ప్రజారక్షణ" ఆర్డినెన్సులను పేరుతో విద్యావిహీనులగు మాటోటి, దాదాపు అన్ని అల్ప సంఖ్యాక సంఘములయందును, అహో రాత్రులు పాటుపడుచూ, సామాన్యప్రజలలో స్వాతంత్ర్య పిపాస గర్గించుచున్న, సోదర ...

సమస్యల్లో దేన్నికూడ సరిగ్గా పరిష్కారం చేయజాలక పోయిరి. తత్ఫలితంగా అన్ని వర్గాల ప్రజలల్లోను (ధనికవర్గం తప్ప) ప్రభుత్వంయెడల అసంతృప్తి ప్రజ్వరిల్లింది ...

ఆంధ్ర షాప్ ఎంప్లాయిస్ ఆర్గనైజింగు కార్యదర్శి

బెజవాడ, ఫిబ్రవరి 14

రాష్ట్ర మున్సిపల్ కార్మిక నాయకుడు

ఏలూరు, ఫిబ్రవరి 12

పెదన కాంగ్రెసు కార్యదర్శి

పెడన, ఫిబ్రవరి 12

తాలూకా ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి

ఆంధ్ర మహిళాసంఘ కార్యదర్శిని ప్రకటన

బెజవాడ, ఫిబ్రవరి 12

మోటారు లేబరు యూనియన్ కార్యదర్శి

రజక సేవాసంఘ అధ్యక్షుడు

ఉపాధ్యాయులసంఘ కార్యవర్గ సభ్యుడు

కష్టజీవుల పార్టీనిధికి

తగవులకు కారణం రైతులుకాదు చల్లపల్లి ఎస్టేటువారే

ప్రధానికి జిల్లా రైతు కాంగ్రెస్ కార్యదర్శి జబాబు

బందరు, ఫిబ్రవరి 13

కృష్ణాజిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పామిరెడ్డి వెంకటసుబ్బారావురెడ్డి గారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

ఇటీవల మద్రాసు ప్రభుత్వమువారు "కవులుదారుల రక్షణ చట్టము" ప్రకటించిన ...

... చేయుటవలన రైతులకు చాలా అన్యాయము జరిగినది.

పబ్లిక్ సేఫ్టీ ఆర్డినెన్సుగురించి ప్రధాని మంత్రిగారు మద్రాసు శాసనసభలో మాట్లాడుచూ, జమీందారులను రైతులుబలవంతాన వెళ్ళగొట్టుటకు కృష్ణాజిల్లాలో ప్రయత్నించా ...

పెడన ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె

పెడన, ఫిబ్రవరి 13

పెడన ఫ్యాక్టరీవర్కర్లు సంవత్సరం నుంచి జీతాలు పెంచాలని కరువుభత్యం యివ్వాలని యూనియన్‌ద్వారా ఆందోళన చేస్తూ వున్నారు. యజమానులకు మెమోరాండములు యిచ్చారు. రాయబారములు వెళ్ళారు. యేమియు ప్రయోజనం లేకపోయింది. చివరికి పోయినసెల 13 వ తేదీని సమ్మెనోటీసు ప్రకారం గతనెల 27 వ తేదీ సమ్మెచేయవలసి వుంది. గాని గ్రామ పెద్దలు కొంతమంది తాము పరిష్కరించెదము, సమ్మె వాయిదా వేయించమని చెప్పారు. పెద్దలమాట మన్నించిసమ్మెను ...

త్రివేణీ ప్రెస్‌లో వర్కర్ల బర్తరఫ్

బందరు, ఫిబ్రవరి 14

ప్రపంచ యువక ప్రతినిధుల ఆగమనం

బెజవాడ, ఫిబ్రవరి 15

ఉత్పత్తి సెల్వ్యాలపై లేకుండా ధరలపై కంట్రోలువల్ల దుష్ఫలితాలు

జీవితావసర వస్తువులకరవుపై రైతుసంఘప్రకటన

బెజవాడ, ఫిబ్రవరి 12

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యవర్గ సభ్యుడు వై. వి. కృష్ణారావుగారి దిగువ ప్రకటన చేయుచున్నారు.

20 రోజులనుండి కొవ్వూరిమానె దొరకక ...

తలకునూనెలేక కళ్ళమంట, తలనొప్పి

ఏలూరు, ఫిబ్రవరి 14

బియ్యం సిల్లలు

ఏలూరు, ఫిబ్రవరి 12

ప్రజా శత్రువులను శిక్షించాలి

బందరు, ఫిబ్రవరి 14

కవిపదరలకై పాగాకు రైతుల ఆందోళన

గుంటూరు, ఫిబ్రవరి 11

హరిజనోద్ధరణకు ఆఫీసర్ల నియామకం

మద్రాసు, ఫిబ్రవరి 14

కొత్తగా 9 పంచదార ఫ్యాక్టరీలు

మద్రాసురాష్ట్రంలో నిర్మిస్తారట

మద్రాసు, ఫిబ్రవరి 14

సవరణ

అంబాజీపేటలో రేషన్లులేవు

అమలాపురం, ఫిబ్రవరి 7

బెల్లం దొంగవ్యాపారం

గంపలగూడెం, ఫిబ్రవరి 14

బీహార్ మంత్రులపై విశ్వాసరాహిత్య తీర్మానం

ప్రధాని శ్రీకృష్ణసిన్హా సమాధానం

పాట్నా, ఫిబ్రవరి 14

ప్రతిపక్షులు తెచ్చిన బీహార్ మంత్రి వర్గంపై విశ్వాసరాహిత్య తీర్మానముపై జరిగిన చర్చలకు ప్రధాని శ్రీకృష్ణసిన్హా నేడు సమాధానం ఇస్తూ ఇల్లాగఅన్నారు.

"నేను కల్లోలాలను సమర్థించటం లేదు. మొదటినుండీ జిల్లా అధికారులకు స్థానిక అధికార్లపరిస్థితులను చేయిమించ కుండాచేసేటందుకై అధికారా లిచ్చాను. కల్లోలాలుపచ్చాక మిలిటరీకి, పోలీసులకు నేనిచ్చినఅధికారాలు 1942నాటి93సెక్షన్ క్రిందజరిగిన అడ్వైజర్ల పాలనలోకూడా లభించి వుండలేదు. పోలీసులపైమూక ఉమ్మడిగా నేరారోపణం చేయడంకంటె ఉదాహరణలతో స్పష్టీకరించి నేరారోపణ చేయండి. వారు ప్రాణాలనుకూడా లెక్కచేయకుండా ప్రజలను కాపాడారు.

అటుగువ జాఫర్ ఇమామ్ ఇల్లాగ అన్నారు:

"మేము ఎవరిమీద నేరారోపణ చేశామో ఆ ఆఫీసర్ల రిపోర్టులమీదనే ఆధారపడి ప్రధాని మాట్లాడుతున్నారు. ఏ ప్రదేశాలలో కొట్లాటలు జరిగాయో అక్కడి ఆఫీసర్లపై చర్యలు తీసుకోండి."

ఇమామ్ కల్లోలాల సమయంలో ప్రజలకు అద్భుతమయిన సేవ చేసిన కాంగ్రెసువాదుల పేర్లు వరుసన చెప్పి ఇల్లా అన్నారు:

"ఇప్పుడు కుర్చీలలో కూర్చున్న వారికి అవిధంగా కూర్చుండే అర్హత లేదు. ఆ కాంగ్రెసువాదులకు (కల్లోలాలలో ప్రజాసేవ చేసినట్లు ఆయన చెప్పిన వారు)మాత్రమే మంత్రి పదవులలో వుండడానికి అర్హతవుంది."

తర్వాత తీర్మానం వోటుకు పెట్టగా 92 - 27 వోట్లతో వోడిపోయింది.

కేరళ కాంగ్రెసుకమిటీ సమావేశం

కాలికట్, ఫిబ్రవరి 15

కేరళరాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యవర్గం నిన్న సాయంకాలం ఇక్కడ సమావేశమయింది. చిరక్కల్‌తాలూకాలో కమ్యూనిస్టుల కల్లోలాలను గురించయిన ప్రజలను ఆకర్షించేటందుకై కొన్నిప్రదేశాలలోమాత్రం నిషేధించాలనీ, మజ్దూర్ కాంగ్రెసు, కిసాన్ కాంగ్రెసుల కార్యక్రమాన్ని ఇంకముందు రాష్ట్రకాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన ఎక్కువగా జరిపించాలనీ తీర్మానించారు. ఈరెండు సమస్యలకు రెండుఉపసంఘాలను వేశారు. అంతేకాదులో సమావేశంకాబోయే రాష్ట్రకాంగ్రెస్ కమిటీ కార్యవర్గ ప్రతినిధుల సభకు కేరళ కాంగ్రెసు కమిటీ తరపున కె. దామోదర మీనన్‌ను నియోగించారు.

విద్యార్థి కాంగ్రెస్‌కు పండిట్ నెహ్రూ తంతి

లక్నో, ఫిబ్రవరి 14

అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి ఆర్. పి. సిన్హాకు పండిట్ నెహ్రూ ఈవిధంగా తెలియపరచారు:

"ప్రపంచయువజనప్రతినిధివర్గానికిస్వాగతం యివ్వడంలో పూర్తిగాసహాయపడండి."

ఆ ఆదేశాన్ననుసరించి కార్యదర్శి ఆర్. పి. సిన్హా, అధ్యక్షులు రామకృష్ణదుర్గల్లు గోరఖ్‌పూర్‌లో ప్రతినిధివర్గాన్నికలుసుకున్నారు.

ప్రతినిధివర్గం లక్నోనుండి కలకత్తా వెళ్ళారు. అక్కడ 4 రోజులు వుంటారు. తర్వాత షోలాపూర్ గాంధీజీని చూడాలని తలస్తున్నారు.

గ్రీకు గెరిల్లా ప్రదేశాల్లో ప్రజా పీడనలేదు

సంచారంచేసివచ్చిన బ్రిటిష్‌లేబర్ సభ్యునిప్రకటన

ఏథెన్సు, ఫిబ్రవరి 16

టి. జి. థామస్ అనే బ్రిటిష్‌పార్లమెంటు లేబరు సభ్యుడు ఇటీవల గ్రీసులో సంచారం చేస్తూ, గెరిల్లా ప్రదేశాల్లోకికూడా వెళ్ళారు. అతనిని గెరిల్లా ప్రదేశాలకు వెళ్ళకుండా చేయాలని బ్రిటిష్ ప్రభుత్వం ఎంతో బెదరించింది. "అక్కడికి వెళితే మీకు ఏలాంటి ప్రమాదమయినా జరగవచ్చును. అక్కడ మీ రక్షణకు మేము బాధ్యత వహించలేము." అని హెచ్చరికచేశారు. అయినా థామస్ గెరిల్లా ప్రదేశాలకు వెళ్ళారు. అయిదురోజులుండి ఏథెన్సుకు క్షేమంగావచ్చారు.

"గెరిల్లా ప్రదేశాల్లో అడుగుపెట్టిన తరువాత నాకుప్రజాపీడన ఎక్కడా కనబట్టంలేదు ప్రజలను బెదరగొట్టడం అక్కడ లేదు. నేను చూచినంతమట్టుకు అక్కడ జీవితం సాఫీగా గడిచిపోతూంది.

"కాని, ఆహారపరిస్థితి అంత బాగాలేదు. గ్రీకు ప్రభుత్వం అక్కడి ప్రజలకు ఏలాంటి ఆహారపదార్థాలు అందకుండా చేయాలని దిగ్బంధనం అమలుజరిపింది. బిడ్డలకు కావలసిన అవసర పదార్థాలుకూడా అందడం లేదని ప్రజలు నాతోచెప్పారు. 'మిత్రరాజ్య పునర్నిర్మాణసంఘం గ్రీసుకు సప్లయిచేసిన సరుకుల్లో ఏవీ గెరిల్లా ప్రదేశాలకు చేరలేదట."

అతనింకా ఇలా అన్నాడు.

"ప్రస్తుతం గ్రీసుప్రభుత్వం బ్రిటిష్‌తుపాకుల బలంతోనే నిలబడి వుందని గ్రీసులోని అతివాద వర్గాలు విమర్శించడమే కాకుండా మితవాద వర్గాలుకూడా ఒప్పుకుంటున్నారు."

చేయాలని అమెరికా సూచించడం చాల దుష్టబుద్ధితో కూడుకున్నదనీ, అగ్రరాజ్యాల మధ్య అపోహలు రెచ్చగొట్టగలదనీ అందించాడు.

గ్రీక్‌రాచరికవాదులకు జార్జిమార్షల్ జేజేలు

వాషింగ్టన్, నవంబరు 18

గ్రీసులోని ఫాసిస్టు రాచరికవాద ప్రభుత్వానికి జేజేలు పలుకుతూ అమెరికా కొత్త విదేశాంగ కార్యదర్శి జనరల్ జార్జిమార్షల్ ఈ వేళ ఒక పెద్ద ప్రకటన చేశాడు.

ఫాసిస్టు వ్యతిరేక స్వాతంత్ర్య పోరాటం సాగిస్తున్న గెరిల్లా సేనలను గురించిచెబుతూ త్వరలోనే అవి పూర్తిగా అణచివేయబడగలవని ఆశిస్తున్నానన్నాడు.

మితవాద రాచరికవాదులు ఇటీవల ప్రభుత్వంలో చేరడాన్ని మెచ్చుకొంటూ, దీనితో గ్రీసులోని రాజకీయ పక్షాల్లో మరింత 90 వంతుల ఐకమత్యం కుదుర్చుకున్నా యన్నాడు.

దీనితో గ్రీసులో చక్కని ఆర్థిక సంస్కరణలు జరుగగలవని ఇతను జోస్యం చెప్పాడు.

"గ్రీసు స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంలో ప్రభుత్వానికి అన్నివిధాల తోడ్పడడం అమెరికాకు, మిత్రరాజ్యాలన్నింటికీ ఎంతో శ్రేయస్కరం," అని ఒకహితబోధచేశాడు.

అటంబాంబుఉత్పత్తి అమెరికా సాగిస్తూనే వుంది

వెంటనేనిషేధించాలని గ్రోమికో

న్యూయార్కు, నవంబరు 15

ఈవేళ భద్రతాసంఘంలో పరమాణుశక్తి కంట్రోలును గురించి చర్చ సాగింది. ఈ విషయమై అమెరికా సూచించిన ప్లానును సోవియటుప్రతినిధిగ్రోమికో ఓరాకరించాడు. గ్రోమికో యిలా మాట్లాడాడు:

"అమెరికా అటంబాంబులను యింకా ఉత్పత్తి చేస్తూనేవుంది. ఈ అటం ఆయుధాలు దురాక్రమణకు ఉపయోగపడేవేగాని, ఆత్మరక్షణకు కాదు. అటంబాంబుల ఉత్పత్తిని భద్రతాసంఘం వెంటనే నిషేధించాలి."

అటం కంట్రోలు విషయంలో అయారాజ్యాల వీటో హక్కు అమలుజరుగకుండ

స్వార్థపరుల పన్నాగం

ఆయుధ విసర్జనకమీషన్ గురించిన తీర్మానంపై మాస్కోరేడియో

ఆయుధ విసర్జన కమిషనుకు పరమాణుశక్తి కంట్రోలు విషయంలో జోక్యం ఉండకూడదన్న అమెరికా తీర్మానం ఎక్కువ వోట్లతో మొన్ననెగ్గింది. దీనిని గురించి మాస్కోరేడియో ఇలా వ్యాఖ్యానించింది:

"శాంతిభద్రతలను, అంతర్జాతీయ సహకారాన్ని మంటగలిపి, తమపెత్తనాన్ని చిరస్థాయిగ చేసుకోడానికి మిత్రరాజ్యసమితిని ఒకసాధనంగా ఉపయోగించుకోవాలనుకుంటున్నవారే ఈతీర్మానానికి కారకులు.

"అటంబాంబులను తమగుత్తసొమ్ముచేసుకోవాలనే దృష్టితోనే అమెరికావారు ఈ తీర్మానాన్ని తయారుచేశారు. అంతర్జాతీయ సహకార సూత్రాలకూ, మిత్రరాజ్య సమితి మహాసభ నిర్ణయాలకూ ఈ తీర్మానం విరుద్ధమని గ్రహించడం కష్టంకాదు.

నిర్బంధ వ్యతిరేకవారం

ఫిబ్రవరి 19 నుండి జరపాలి

గుంటూరు కమిటీ విజ్ఞప్తి

కామ్రేడ్స్!

మనం జిల్లా మహాసభను దిగ్విజయంగా జరుపుకోవడానికి సిద్ధమౌతుంటే జిల్లాలో పార్టీనే తుడిచిపెట్టాలని ప్రకాశంగారు ఆర్డినెన్సు ప్రయోగించారు. 22వ తేదీ రాత్రి పట్టణ పట్టడాన పార్టీ ఆఫీసులపై దాడిచేసి పోలీసు ఉద్యోగులు కొందర్ని అరెస్టు చేశారు. కారణం ఏమిటి?

జిల్లాలో నానాటికి విషాదపరిస్థితులు ఏర్పడుతున్నాయి. అహారకరువు యిప్పుడే ప్రారంభమయింది. ఎకరానికి సగటున 3 బస్తాల పంట తగ్గింది. మెట్టతాలూకాల్లో దొంగమార్కెటులో తప్ప గిద్దెడుబియ్యం సప్లయిలేదు. ధాన్యం, వేరుశనగ, జనపవిత్తనాల ధరల విషయంలో రైతాంగం దెబ్బతిన్నది. జిల్లాలో ముఖ్య వ్యాపారపంట పొగాకు ఉత్పత్తికి 3 రెట్లు ఖర్చులయినాయి. సరిపోయిన పంటగాని గిట్టుబాటు ధరలుగాని కనపడ్డంలేదు రైతాంగానికి అవుసరమైన వస్తువులపై ధరల కంట్రోలు ఎత్తివేశారు. ఉన్నవాటికయినా ధరలు మండిపోతున్నాయి. సప్లయిచేసే దిక్కులేదు. కొబ్బరిమానై దగ్గిరనుంచి ధరలు మండిపోతూ కార్మికుల జీవితాన్ని, కొద్దిపాటి ఉద్యోగుల జీవితాన్ని దుర్భరం చేస్తున్నాయి. దుర్భరమైన జీవిత సమస్యను పరిష్కరించుకోవాలని ప్రజానీకం ఆందోళన చెందుతోంది. కష్టజీవులకండగా కమ్యూనిస్టుపార్టీ ప్రథమశ్రేణిలో నిలిచిపోరాడుతోంది.

1946 ఫిబ్రవరి 18 బొంబాయి నావికులు వెలిగించిన విప్లవ జ్యోతిని భారత ప్రజానీకం మంతాఅందుకున్నది. జిల్లాలో మనపార్టీ గ్రామ గ్రామాన ప్రతి వర్తకుల దొంగమార్కెటు దోపిడీకి వ్యతిరేకంగా, పోలీసు ఉద్యోగి తుపాకి బెదిరింపులకు గుండెనిచ్చి నిలవగల కార్మిక పోరాటాలు నడిపాము. లంచగొండి ఉద్యోగులకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాము. గ్రామ గ్రామాన పండించే రైతుల్ని, కూలిని పీక్కుతినే భూస్వాముల దోపిడీని ఎదిరించి నిలిచాము. కౌలుదారులు అన్ని చోట్ల పండినచేదంతా భూస్వాముల కొల్లపోను కౌలు తగ్గించాలని కోరారు. ధాన్యానికి, వేరుశనగకు, పొగాకుకు కనీసధరలు నిర్ణయించాలనీ, రైతుఅవసరాలు సరసమైన ధరలకు అందజేయాలని తీవ్రాందోళన చేస్తున్నాము. బంజరులను, సాగులాయకీఅయిన పోరెమ్మ భూములను దున్నుకునేవారి కందించాలని మహాసభలు జరిపాము. జిల్లాలో ఇప్పుడే ప్రారంభమైన అహారకరువు నెదుర్కొనడానికి ప్రజాసమీకరణ చేస్తున్నాము.

ఇటువంటి ఉద్యమాన్ని ప్రజాందోళనని దేశం మొత్తంమీద నాశనం చేయడానికి ప్లాను వేసింది సామ్రాజ్యవాదము. జమీందారులకు, దొంగమార్కెటుదారులకు, భూస్వాములకు అండగా నిలిచిన కాంగ్రెసు నాయకత్వం యిందుకు తోడయింది. ఆర్డినెన్సు ద్వారా ప్రజల అసంతృప్తిని అణచవూనుకున్నది. గ్రామాల్లోనూ పట్టణాల్లోను ప్రజా సైనికులుగా ప్రథమ శ్రేణిలో ఉండి పోరాడుతున్న మన పార్టీపై ఈ ఆర్డినెన్సు తుపాకిని గురిపెట్టింది.

ప్రతి కామ్రేడూ నిద్ర మేల్కొనాలి. పరాయి ప్రభుత్వాన్ని, లంచగొండి ఉద్యోగుల్ని, దొంగమార్కెటుదారుల్ని భూస్వాముల్ని ఎదిరించి పోరాడుతున్న మనపార్టీని నిర్మూలించడం దుస్సాధ్యమని చాటిచెప్పాలి. కష్టజీవుల కండగా నిలిచే కమ్యూనిస్టుపార్టీ అజేయమని రుజువుచేయాలి. నిర్బంధంతో కష్టజీవులకడుపులో చిచ్చు రగులుతుండేగాని చల్లారదని ప్రకాశం పంతులుగారికి తెలియజెప్పాలి. జాతీయసాంప్రదాయాన్నిమట్టిపాలు చేసినా సామ్రాజ్యవాదులకు నిప్పుల్లో నవ్వులాటకు పెద్దవద్దన్ని, నిరంకుశ ఆర్డినెన్సును ఉపసంహరించుకోమని తీవ్రాందోళన చేయాలి. ది 19—2—47 నావికా సమ్మె దినోత్సవంతో ప్రారంభించి 25వ తేదీవరకు నిర్బంధ వ్యతిరేకవారం జరపాలి. దళాలుగా విభజించుకొని గ్రామగ్రామాన ఊరేగింపులు, మీటింగులు జరిపి తీర్మానాలు చేయాలి. ఇంటింటికి సారస్వతం అమ్మాలి. పార్టీఫండు వసూలుచేయాలి. నిర్బంధానికి వ్యతిరేకంగానూ, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి సంసిద్ధంగాను ప్రతిదేశభక్తుని సందేశము పొందాలి. కష్టజీవులంతా యీ కార్యక్రమం జయప్రదం చేయాలి.

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

"కార్మికుల సహాయార్థం వెంటనే ఏమీ కొన్ని కష్టనివారణచర్యలకు పూనుకోకుండా. రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని విచారణ కమిటీలను నియమించాయి. నెలలు గడచిపోయినవి. కాని ఆ కమిటీల నివేదికలింకా వెలువడలేదు. మరి ధరలేమో విపరీతంగా పెరిగిపోతున్నవి. జీవితం దుర్భరమై కార్మికులలో అసంతృప్తి పెచ్చు పెరిగింది.

నిర్బంధ విధానంతో అసంతృప్తిని అరికట్టాలని ప్రయత్నం

"చాల రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులలోని ఈ అసంతృప్తిని అణచేందుకు నిర్బంధ శాసనాలు చేయ సాగారు. నోటీసివ్వకుండా సమ్మె చేయరాదని మధ్యవర్తి పరిష్కారం విధిగా అంగీకరించాలని, ఆ మధ్యవర్తి విచారణ సాగే కాలంలో సమ్మెలు చేయడం అక్రమమనీ ఏవేవో బిల్లులు తెచ్చారు.

"కేంద్ర ప్రభుత్వం భారత రక్షణ చట్టం ప్రకారం నోటీసు ఇవ్వకుండా సమ్మె చేయరాదని నిషేధాన్ని ఆరునెలలవరకు (అక్టోబరు 16 నుండీ మార్చి 1947) అమలు పరిచింది. ఈలోగా సమ్మె హక్కును పరిమితం చేసే బిల్లును ఆ హక్కు నొకదానిని నిర్మూలించేందుకు ప్రవేశపెట్టింది.

యాభై లక్షలమందికి ఉద్యోగానికి స్వస్తి

"నేటి కార్మికుల అసంతృప్తికి కారణమేమో మనం పరిశీలించినట్లయితే భారత ఆర్థిక సమస్యలలోని మార్పేనని తెలియవస్తుంది. ప్రభుత్వం పనినుండి తొలగిస్తారన్న ప్రమాదం, యాభైలక్షల కార్మికులను ఊరోజా కలవరపెట్టుతున్నది.

"ఇందుతోపాటు చాలీచాలని జీతాలు, జీవిత వ్యయాధిక్యతకు సరిపడని కరువు భత్యం, మరి అధ్వాన్నంగా ఉన్న గృహ వసతి ఇవన్నీ సమ్మెలకు దారితీస్తున్నది.

సమ్మెల వెల్లువ

"ఈ దినదిన ప్రవర్థమానమవుతున్న అసంతృప్తి మహాత్తరమైన సమ్మెల వెల్లువ రూపం దాల్చింది. మిలులలో, ఫ్యాక్టరీలలో వర్కుషాపులలో, ముద్రాలయాల్లో, కార్యాలయాల్లో, బ్యాంకులలో, పాఠశాలలలో, విద్యుచ్ఛక్తిశాలలలో, రైల్వేలలో, గనులలో కడకు ప్రభుత్వశాఖలలోకూడ ఈ సమ్మెలు వ్యాపించాయి.

"ఈ సమ్మెలు కేవలం ఫాక్టరీలతో ఆగక మునిసిపల్ కార్మికుల సంఘటిత శక్తితో కూడ తల చూపాయి. వ్యవసాయ కార్మికులుకూడ ఇందులో చేరుతున్నారు.

"1940లో జరిగిన సమ్మెల మొత్తం సంఖ్యకన్నా (1946 జనవరి - సెప్టెంబరు) మొదటి తొమ్మిది నెలలలో నాలుగు రెట్లు ఎక్కువ సమ్మెలు - 1466 జరిగాయి. ఈ సమ్మెలలో 17,37,462, మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ సంఖ్యలో స్వదేశసంస్థానాలలో జరిగిన సమ్మెలు చేరలేదు. అంతే కాక మూడు వారాలపాటు పోస్టల్‌కార్మికులు జరిపిన సర్వవ్యాపిత సమ్మె, వారికి సానుభూతిని తెలుపుతూ లక్షలకొలది కార్మికులు జరిపిన ఒక రోజు సర్వవ్యాపిత సమ్మె ఇందులో చేరలేదు. దక్షిణాది (ఎస్.ఐ.ఆర్) రైల్వేకార్మికులు 40 వేలమంది జరిపిన సమ్మెకూడా ఇందులో చేరలేదు.

"పై 1466 సమ్మెలలో 666 సమ్మెలు జీతాలు భత్యాలు ఎక్కువచేయాలనే కోరిక మీదనే జరిగాయి.

ప్రభుత్వ దమననీతి ప్రయోగపరంపర

బొంబాయి, సి. పి., మద్రాసు, యు. పి., పంజాబు ప్రభుత్వాలు చాల నిర్బంధం శాసనాలు చేశాయి - వున్న నిర్బంధ శాసనాలను సవరణ చేశాయి. ఈ శాసనాలు ఆర్డినెన్సుద్వారా అరెస్టు చేయడానికి, విచారణ లేకుండా డిటైన్ చేయడానికి, ఏ ప్రదేశం నుండి గాని ఎవరినైనా వెళ్ళగొట్టేందుకు పోలీసులకు కావలసిన అధికారాలువచ్చాయి.

"బొంబాయి ప్రభుత్వం ఖాండేష్‌లోని మూడు బట్టల మిల్లుల యూనియన్‌లలోని అధ్యక్షుడు, కార్యదర్శులందరిని ఆప్రాంతంలో వుండరాదని నిషేధిస్తూ ఉత్తరువులు జారీ చేసింది. కొందరిని బొంబాయి రాష్ట్రంలో రెండేండ్లు ప్రవేశించరాదని నిషేధించింది.

"సి. పి. ప్రభుత్వం ఎందరో ట్రేడ్ యూనియన్ నాయకులను వారు "సమ్మెలను రెచ్చగొడుతున్నారన్న" సాకుపై మూడు నెలలకుపైగా జైళ్ళలో నిర్బంధించింది.

"ఢిల్లీలో ఎందరో కార్మికసంఘనేతలపై ఏదో ఒక నేరంమీద కేసులు పెడుతున్నారు.

"మదరాసు ప్రభుత్వం ఊహాతీతమైన నేరాలుమోపి, పి. రామమూర్తి (అఖిలభారత ట్రేడ్ యూనియన్ కౌన్సిల్‌సభ్యుడు) మదరాసు రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. బాలచంద్ర మీనన్ మొదలైన ఎందరో ప్రముఖ కార్మిక నాయకులను అరెస్టు చేసింది. మరింక ఎందరో కార్మిక సంఘ నాయకులను విచారణ లేకుండా 'డిటైన్' చేసింది.

ప్రజాశక్తి చందా వివరాలు

సంవత్సరం చందా	రు. 24—0—0
విడిపత్రిక	0—1—0
వారపత్రిక సం॥ చందా	8—0—0
వారపత్రిక	0—3—0

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE